# చీకటి నుంచి వెలుగులోకి



"ఏరా! ఈ బంగార బొమ్మ నీకేడ దొరికింది?" ముక్కువచ్చులారని ఆ పసికందుని చూసి నిర్ఘాంతపోయింది రాములమ్మ.

"మనకి దొరకడమేందే? బిడ్డల్నిగని తేరగా మనలాటోల్లకోసం బజార్న పడేసి పోతారేంది? తెలివిగా ఎత్తుకురావలసిందే" తన చాకచక్యానికి తనే మురిసిపోతూ గారపళ్లు బైటబెట్టి అసహ్యంగా ఇకిలించాడు పోరిగాడు.

"అరిసీ! ఇంతందమైన పిల్లనెత్తుకురాడానికి నీకు మనసెట్టాగొప్పిందిరా? నువ్వసలు మడిసి పుట్టక పుట్టలేదు. రాచ్చసుడివి. నిజంగా నువ్వొక బెమ్మ రాచ్చసుడివి" కసినంతా మాటల్లో వెళ్లగక్కుతూ పిల్లని హృదయానికి హత్తుకుంది. 'ఎంతందంగా వుండది? ఎవరింటి బిడ్డో! పాపం. ఆ తల్లి పాణాలెంతగా కొట్టుకుపోతన్నయ్యో గందా!' అంగలార్చింది రాములమ్మ.

"ఉస్! ఏటే నీ గోలెక్కువయ్యింది? మనకిదేమన్నా కొత్తా ఏంది? ఇన్నేళ్లుగా మనం సేస్తన్నవని ఇదే గందే! ఇయాలమాత్తరమే మొచ్చిందీ అంట! ఊరికే ఊదరగొట్టక దాని కళ్లల్లో ఇంత జిల్లేడుపాలు పిండు. రేపు తీనకబోయి సేటు కిచ్చి నాలుగు డబ్బులు తెచ్చుకుంటా. నుక్కేనుకుని శాన్నాళ్ళయ్యింది."

గుండెలు గుభేలుమన్నై రాములమ్మకి. పోరిగాడు పిల్లల్ని ఎత్తుకురావడం, వాళ్లని అవిటివాళ్లుగా మార్చి కలకత్తా సేటుకి అప్పజెప్పి డబ్బులు తెచ్చుకోడం రాములమ్మకి కొత్తేమీగాదు. ఇన్నాళ్లూ దాన్ని వాళ్ల వృత్తి ధర్మంగానే భావించింది. కానీ ఈ పసికందుని చూసిన పుటి నించీ దాని మనసులో అలజడి ప్రారంభమైంది.

అదొక పెద్ద ముఠా. కలకత్తా సేటు వీళ్లందరికీ పెద్ద. రాములమ్మకి బాగా గుర్తు. తను ఎనిమిదేళ్ల పిల్లగా వున్నప్పుడు తిరణాల్లో చోద్యం చూస్తూ తప్పిపోయింది.

ముంగనూరు మునసబు ఒక్కగానొక్క కూతురు రాములమ్మ. తన తండ్రి పేరు, గ్రామం పేరూ తెలుసు. మూడో తరగతి చదువుతున్నది, కాబట్టి తప్పిపోయినవాళ్లు పోలీసుల దగ్గర వివరాలు చెప్పుకోవాలనీ తెలుసు. తల్లిని వదిలి ఎటో వచ్చేసానన్న భయం రాగానే పోలీసు స్టేషన్ని వెతుక్కుంటూ ఒక పెద్దమనిషిని అడిగింది.

"నేను చూపిస్తాను రామ్మా!" అని ఆప్యాయంగా చెయ్యి పట్టుకుని మిఠాయి కొనిపెట్టి గుంపులోనించి మెల్లగా బైటికి తీసుకువచ్చి ఒక కార్లో తోశాడు. రైల్వేస్టేషన్ దగ్గర కార్లో నుంచి దించి రైలెక్కించాడు. విజయవాడ రావడం బాగా తెలుసు. తర్వాత ఇంకో రైల్లో కలకత్తా తీసుకెళ్లి సేటుకి అప్పజెప్పాడు. తను ఏడ్చింది. పారిపోయే ప్రయత్నాలు చేసింది. ఏదీ ఫలించకపోగా ఆ కబంధ హస్తాలలో బందీ అయిపోయింది. తానొక్కతే గాదు. తనలాంటి ఇంకెందరో కుంటి, గుడ్డిగా చలామణీ అవుతూ సేట్ ఖజానా నింపుతున్నారని అర్థం చేసుకుని కన్నీరుగార్చింది. కానీ తన నికృష్టపు బ్రతుకు గురించి కన్నవారికి ఏ విధంగానూ తెలియజేయలేకపోయింది.

రాములమ్మకి కాలు విరగ్గొట్టారు. ఎడం చేతి వేళ్లు నరికేశారు. కుడిచేతికో కర్రనీ, ఎడం చేతికో గుడ్డి పిల్లనీ ఇచ్చి అడుక్కురమ్మన్నారు.

"అమ్మా!" రాములమ్మ మొదలు పెట్టగానే—

"బాబూ! కళ్లులేని కబోదినండీ. మూడు రోజుల నుండీ తిండి లేదండీ. పైసా వేసి పున్నెం గట్టుకోండి!" అని పై స్థాయిలో అందుకుంటుంది చిన్నది. ప్రతి బస్స్టాండు, రైల్వేస్టేషనూ, కారు పార్కింగ్ దగ్గర... ఎక్కడ చూసినా ఈ ముఠావాళ్లే. ఒక్కొక్కసారికి ఈ ముఠావాళ్లకీ, మరో ముఠావాళ్లకీ పోట్లాటలొచ్చి హత్యలు కూడా జరగడం కద్దు. కానీ వారికి నేరమూ లేదు. చట్టమూ లేదు!

విధివంచితురాలైన రాములమ్మ అటువంటి వాతావరణానికి బాగా అలవాటు పడి యుక్తవయసురాగానే పిక్ పాకెట్ పోరిగాడి చేత పట్టుబట్టి తాళి కట్టించుకున్నది గంగానమ్మ గుళ్లో.

ఆ ముఠాలో తాళి కట్టుకుని పెళ్లిచేసుకోటం అదే మొదలని చెప్పవచ్చు.

"ఈ తతంగమంతా మనకెందుకు రాములూ! గొప్పో

– చిర్రావూరు అనసూయాదేవి

ళ్లగ్గానీ." అన్న పోరిగాడి నేరు నొక్కి, పదిమందినీ పిలిచి పళ్లెడన్నం పెట్టి పంపించింది. పిందారగించి, వారి దాంపత్యం కలకాలం చల్లని చెట్లనీడన ఆనందంగా గడిచి, గంపెడు సంతానంతో, వృత్తి అభివృద్ధి చెందాలని మనసారా దీవించారు వచ్చిన వాళ్లు.

రాములమ్మ, పోరిగాడూ పిడిగా ఒక మర్రిచెట్టు కిందికి మకాం మార్చారు. కలకత్తాలో జేబులు కొట్టే వృత్తి బాగా సాగుతోంది. కడుపు నిండా తిండి, గొంతునిండా కల్లు, కంటి నిండా నిద్ర... పరిచర్యలు చేసేందుకు రాములమ్మ. పోరిగాడి జీవితం మూడు పువ్వులూ, ఆరుకాయలుగా సాగిపోతోంది.

హుషారెక్కువైన కొద్దీ సంపాదన పెరిగింది. సేట్‌ని అన్నివిధాలా తృప్తి పరిచి, అతని అభిమానాన్ని చూరగొన్నాడు పోరిగాడు.

చెట్టు నీడన జీవితం 5 రూపాయల అద్దె గుడిసెకు మారింది. ఇంట్లోకి అడుగు పెడుతున్న రాములమ్మ హృదయం స్వర్గంలో అడుగుపెట్టినంతగా పొంగిపోయింది.

తానూ ఒక ఇల్లాలు. తనూ కుండలు కడిగి బువ్వొండుతుంది. కళాపిజల్లి, ముగ్గు పెడుతుంది. భర్తకి పరిచర్యలు చేసి మన్ననలందుకుంటుంది. తల్లి జ్ఞాపకానికొచ్చింది.

'నన్ను పోగొట్టుకుని ఎంత పిలవిల్లాడిపోయిందో. అల్లారు ముద్దుగా పెంచుకున్నది. నాగరం, జడకుప్పెలు పెట్టి రోజా పూలజడేసేది. తండ్రి తన కోసం పంచదార చిలకలు తెచ్చేవాడు.'

పోరిగాడు అంటుంటాడు. "నాకో పండంటి బాబు నియ్యవే రాములూ. ఆడికి నా ఇద్దెనంతా నూరిపోసి బెమ్మాండమైన దోపిడీ దొంగగాజేత్తా. జేబులు గొడితే ఏమొన్నదే!"

"అమ్మో! నా కొడుకు దోపిడీ దొంగ అవుతాడా? కాకూడదు. కానే కాకూడదు." హృదయాంతరాళాల్లో నుంచి ఆర్తనాదం బయలుదేరింది రాములమ్మకు. పోరిగాడికి కొడుకు కావాలనే కోర్కె బలపడిన కొద్దీ, తనకు పిల్లలు పుట్టకూడదనే తపన ఎక్కువైంది. గంగానమ్మకి మొక్కుకుంది. చద్దినైవేద్యం పెట్టి, ఉపవాసముంటానంది. కాళ్లపై బడి కరువుదీరా ఏడ్చింది. 'తల్లీ! అందరాళ్లూ పిల్లల్నివ్వమని మొక్కుతారు. నా దౌర్భాగ్యం. పిల్లల్ని పుట్టించి, నన్ను దొంగలకీ, బిచ్చగాళ్లకీ తల్లిని జేయబోకని మొక్కుతుండాను. నీ సాచ్చిగా తాళిగట్టుకున్నది నత్తెమయితే నాకు పిల్లల్నివ్వమాకు. ఆ పోరిగాడి కోరిక తీర్చమాకు తల్లీ—' గుండెలు కరిగేలా పిలపించింది.

ఆ ఆక్రందనను గ్రామదేవత విన్నట్లుంది. రాములమ్మ కడుపు పండలేదు. పోరిగాడు విచారించిన కొద్దీ రాములమ్మ సంతోషించింది.

కలకత్తా సేటు విజయవాడలో 'బ్రాంచి' తెరిచాడు. దానికి తెలుగు తెలిసిన పోరిగాణ్ణి వెళ్లమన్నాడు. పిల్లల్ని పట్టుకొని వికలాంగులుగా చేసి కలకత్తా పంపటం వాడిపని. ఆ ప్రమోషన్ రాములమ్మకి బాగానే వున్నది గానీ పోరిగాడే ఒక పట్టాన ఒప్పుకోలేదు.

"కలకత్తాలాంటి సందడి సోటిడిసిపెట్టి ఏడకో పొమ్మంటాడేందే ఎద్దు?" దిగాలుగా అడిగాడు పోరిగాడు గోనెపట్టాలో కాళ్లు దూర్చుకు పడుకుంటూ.

"అదే మంచిదిలేరా. ఎల్లి మనాళ్లల్లో పడదాం. మనం సొతంతరంగానైనా బతకొచ్చు."

"ఏందో! నీకేం తెలవటం లేదు నా బాధలు. సెప్పితే నీకు అరదంగాదు. ఆ సేటూ బలవంతం జేత్తన్నాడు." అని పినుక్కుంటూ నిద్రలోకి జారాడు.

విజయవాడ మకాం మార్చిన తర్వాత దుర్గకొండ దగ్గిర ఒక గుడిసె అద్దెకు తీసుకున్నారు. ఆ గుడి, కృష్ణానదీ, అందరూ షికారు కొచ్చే బారేజ్... ఆ వూరు చూడగానే అనిర్వచనీయమైన ఆనందం పొందింది రాములమ్మ.

రోజూ స్నానానికి కృష్ణకెళ్లేది. తనకు తెలిసిన వాళ్లెవరైనా కనిపిస్తారేమోనని బితుకు బితుకుమంటూ నాలుగువైపులా కలయజూసేది. తన పిచ్చిగాని ఎవరైనా కనిపించినా కుంటి బిచ్చగత్తెగా వున్న తననెవరు పోల్చుకుంటారు? తను గుర్తు బట్టినా మాట్లాడలేని పరిస్థితి. 'ఏమిటో పాడు మనసు. అన్నీ తెలిసుండి కూడా' పిరక్తిగా నవ్వుకున్నది రాములమ్మ. కానీ 'ఎవరైనా కనబడరా' అనే ఆశతో చూడటం మాత్రం మానలేదు.

దూర ప్రాంతంలో సిగ్గనిపించలేదుగానీ, ఆంధ్రగడ్డపై అడుగు పెట్టిన రాములమ్మకి అడుక్కుతినాలంటే అభిమానం అడ్డొస్తోంది. జేబులు కొట్టేపనీ అంతగా సాగటం లేదు విజయవాడలో. పిల్లల్నెత్తుకు రావడమూ సులభంగా కనపడలేదు. తప్ప తాగి నైట్ క్లబ్బుల్లోనుంచి వచ్చేవాళ్లూ, కట్టల కట్టలదొంగనోట్లనీ, నల్లడబ్బునీ మంచి డబ్బుగా మార్చుకుని పట్టుకెళ్లే వాళ్లూ అస్సలు దొరకటం లేదు. మనుషులూ, వాళ్ల ప్రవర్తనా అంతా కొత్తగా వున్నది. కలకత్తాలో ఉండొచ్చిన పోరిగాడికి విజయవాడ చాలడం లేదు. 'బిజినెస్' బాగా పడిపోయింది.

"ఏందే! అట్టా నిలబడిపోనావు? పిల్ల కక్కడిల్లిపోతావుంటే ఇనబడ్డం లేదూ? నలుగురూపోగై 'ఇదేడది?' అని అడిగేదాకా సేత్తావా ఏం?" గట్టిగా కసిరేసరికి రాములమ్మ ఈ లోకంలోకి వచ్చింది. పిల్ల ముఖం కందగడ్డల్లే ఎర్రబడింది.

'అయ్యో' అనుకుంటూ లోపలికి పరిగెత్తి ముంతలోని కాసిని పాలలో ఇన్ని నీళ్లు పోసి, బెల్లంగడ్డ కొట్టిపడేసి కలిపి పిల్ల గొంతులో కాస్త కాస్త పోస్తుంటే ఎక్కడో దాగిన మాతృప్రేమ పెల్లుబికింది.

"పోరిగా! నేనోటి సెప్తాగానీ ఇనుకుంటా?" సంశయంగా అడిగింది రాములమ్మ.

"ఏందేవ్? కొత్తగా వుంది నీయవ్వారం?"

"బిడ్డని మనమే పెంచుకుందాంరా"

పగలబడి నవ్వాడు పోరిగాడు. "తా దూర గంతలేదు—తనకో బొంతంట" మళ్లీ నవ్వాడు.

"అబ్బ ఆ నవ్వాపరా. కాళ్లూ సేతులూ ఇరిస్తే అడుక్కు తినేందుకేగా పంపాలి?"

"అంతకంటే మనకేం పనుండది?"

"నాకేమో ఇంతకంటే మంచి ఆలోశన తోస్తందిరా"

"అసలే యాపారం పడిపోనాదని నే నేడుస్తావుంటే నువ్వేందే ననుగుతుండావ్!" అసహనంగా అడిగాడు.

"మన మంచికే సెపుతుండా సాంతం ఇనుకో" అతన్ని అనుకుని కూర్చుంటూ "ఈ పాపని మనం పెంచుకుందాం" అంది. అదిరి పడ్డాడు పోరిగాడు. "ఏందే—పోలీసులకి తెలిసిందంటే మనిద్దర్నీ బొక్కలో తొయ్యరంటే?"

"ఫరవాలేదులేరా—ఆల్లకి తెలీకుండా నే పెంచుతాగా"

"సరే సేటునడిగి అట్టే పెట్టుకుందాంగానీ దాన్ని అవిటిదాన్నిగా సేస్తావా—గుడ్డిదాన్ని జేస్తావా? ఏందో ఈ కాలంలో దర్మ పెబువులూ తక్కువైపోతన్నారు."

"అద్గదే వద్దంటా. ఈ పిల్లని అడుక్కునేందుకు పంపకూడదు. ఇట్టాగే పెంచుకుందాం."

"బిచ్చానికి పంపకపోతే మనకెందుకీ బరువు?"

"ఓరి పిచ్చినన్నాసీ! ఇంతందమైన పిల్లని పదిపన్నెండేళ్లు సాకితే బొంబాయేళ్లకమ్మొచ్చు. అల్లదింకో రకం యాపారంలే. పందలకొందలిత్తారు"

"నిజమేనేవ్! గుడికాడ సెప్పుకుంటావుంటే నేనిన్నా

గాని నాకు తేనలా"

"నువ్వెప్పుడూ మందమతివేగదంటరా. అమ్మాయి అందంగా వుంది. అల్ల కమ్మినా నరే మనమే యాపారం పెట్టుకున్నానరే" ఆశగా అతని కళ్లల్లోకి చూసింది.

"అర్థమైందిలేహే. కానీ... నీ మాటే సెల్లించుకో"

కొండెక్కినంత నంబరపడింది రాములమ్మ. పాపకి 'లక్ష్మి' అని పేరు పెట్టి, మాతృప్రేమనంతా రంగరించి పెంచింది. పిల్లకి పదకొండో ఏడు నిండిందో లేదో ఒక సిల్కు జుబ్బా మనిషితో ప్రత్యక్షమైనాడు పోరిగాడు.

"ఎవర్రా ఆ మడిసి?" నంశయంగా అడిగింది.

"అదేనే.. బొంబాయి సేటు మడిసి. పిల్లేదీ?" గుండెల్లో రాయిపడింది రాములమ్మకి. ఆ రోజు పిల్లని కాపాడటానికి ఏదో ఒకటి చెప్పిందిగానీ నిజంగా పాడుచేసే ఉద్దేశ్యం ఏకోశానాలేదు. అష్ట కష్టాలు పడైనా పెంచి పెద్దజేసి, పెళ్లాన్ని గౌరవంగా పోషించగల వాణ్ణిచూసి పెళ్లి చెయ్యాలని మురిసిపోయింది. కానీ అనుకోకుండా ఈ అవాంతరం వచ్చేనరికి ఒణుకుపుట్టింది.

"ఇదిగో అమ్మాయిని మా గొప్పగా తయారుజేయాలి. వేల మీద పలకాలబేరం. ఏందనుకున్నావ్ మన తడాఖా" గారపళ్లని మరోసారి బైటపెట్టి, బీడి ముక్క వెలిగించుకున్నాడు.

లక్ష్మిని అలంకరించి తీనుకురాక తప్పింది కాదు. బేరం కుదిరాక సిల్కు జుబ్బాతో రైలెక్కించి భోరున ఏడుస్తూ, కూలబడిపోయింది రాములమ్మ. జుబ్బా జేబుల్నిండా తురుముకున్న నోట్లకట్టతో కల్లుపాకవైపు పరుగు తీశాడు పోరిగాడు.

* * *

"అమ్మా! అమ్మా!" లక్ష్మి గొంతువిన్న రాములమ్మకి పోయిన ప్రాణం తిరిగొచ్చింది. గబ గబా తడిక తలుపు తెరిచి మనక వెన్నెట్లో తేరిపార జూసింది.

"నేనేనమ్మా! లక్ష్మిని"

"తల్లీ ఎట్టాగొచ్చినావే" నంబరంగా అడిగింది.

"రైలు కొంచెందూరం పోగానే గుంపొచ్చి ఆపేశారు. నమ్మెసేత్తన్నారంట. అడు చేద్యం జూత్తావుంటే నేను మెల్లిగా రైల్లోంచిదిగి, లగెత్తుకొచ్చినా" గర్వంగా చెప్పింది.

"నా తల్లే! నా బంగారమే! ఆ నచ్చినోడు కల్లుపాక కెల్లాడు గానీ, పద. మనం యాడికైనా పారిపోయి నుబ్బరంగా బతుకుదాం. నాలాగా నువ్వూ కుంటో గుడ్డో కాకూడదని, కొంతన్నా నుబ్బరమైన బతుకు నూపించాలనీ ఆశపడ్డాను. విధి లేక రైలెక్కించినా గాని ఎంతో ఏడ్చినా. ఆ' బగమంతుడే మళ్లీ నిన్ను నా దగ్గిరికి పంపించాడు. రా తల్లీ. ఇంక ఈడుండొద్దు. ఎల్లిపోదాం." లక్ష్మి చెయ్యి పట్టుకుని, ఈ జగాన్నే జయించినంత నంతోషంతో వెలుగుబాటవైపుకి పరుగు లంకించింది రాములమ్మ.

# వీరనారీమణులు

## కర్మదేవి

మన భారతదేశంలో వీరమాతలకు, వీర వనితలకు ప్రసిద్ధిచెందిన వారు రాజపుత్రులు. ఆ వంశానికి చెందిన వనిత మార్వాడ్ ప్రాంతంలోని ఔరింత్ నంస్థానంలో పుట్టిన కర్మదేవి.

కర్మదేవి జన్మకాలం ఐదవ శతాబ్దపు ప్రారంభమని చరిత్రకారుల అంచనా. ఈమె మోహిలమహారాజు మాణిక్యరాజు కూతురు. చిన్నప్పటినుంచి తక్కిన ఆడపిల్లల్లా ఆటపాటల జోలికి పోకుండా భారతవీరుల చరిత్రలను వినడంలో ఆనక్తి చూపేది.

ఆ కాలంలో జెశల్మీరుని భట్టీ రాజ్యంలో వున్న పూగల్ పరగణాకు అధిపతి రాణా రణంగ దేవుడు. అతని కుమారుడు సాధుపనే పేరుగల అనమానమైన పరాక్రముడి వల్ల ఆమెకు ఎంతో ప్రీతి. అతను ఎన్నో దేశాలను జయించి అభిమన్యుడంతటి కీర్తిని నంపాదించిన వాడు. అతను ఒకసారి కర్మదేవి తండ్రి ఆహ్వానాన్ని అందుకుని అక్కడ కొన్నాళ్లు బనచేశాడు. అప్పుడు వీరమతి, సాధు ఒకరినొకరు చూడటం తటస్థించింది. వాళ్ళిద్దరూ ఒక్క మాటయినా మాట్లాడుకోకుండానే ఒకరిపై ఒకరు మననులో అమితమయిన ప్రేమానురాగాలు పెంచుకున్నారు. ఐతే, వీళ్ళ మధ్య వున్న ప్రేమ నమాచారం వీరిరువురి తల్లి దండ్రులకు ఏంత మాత్రం తెలియదు.

కర్మదేవికి యుక్త వయనురాగానే తల్లిదండ్రులు ఆమె వివాహాన్ని మండలాధిపతి రాజాచండ్ నాలుగవ కుమారుడు అరణ్యా కమలునితో నిశ్చయించేశారు. కర్మదేవిని నంప్రతించకుండానే పెళ్లి నిశ్చయించటం వల్ల ఈ విషయంలో రోజు రోజుకు ఆమె విచారం అధికం కాసాగింది. చివరకు ఆమె తన తల్లితో—రాజపుత్ర స్త్రీలు ఎవరినైనా ఒక్కసారి మననారా ప్రేమించారంటే అతనినే ఆరాధిస్తారు; ఇంకెవరికీ మననీయలేరనీ—తన పెళ్ళి సాధుతోనే జరగాలని బ్రతిమిలాడుకుంది. కర్మదేవి మీద అపార ప్రేమవల్ల ఆమె తల్లి దండ్రులు విధిలేక ఆమెను సాధుకే ఇచ్చి వైభవంగా పెళ్ళి చేశారు.

అది విన్న అరణ్యా కమలుడు కోపంతో సాధుని చంపటానికి ప్రయత్నాలు ఆరంభించాడు. ఆ నంగతి తెలునుకున్న కర్మదేవి తల్లి దండ్రులు భయపడి అల్లుడి ప్రాణ రక్షణకోనం సైన్యాన్ని యుద్ధానికి సిద్ధం చేశారు. కర్మదేవి కొంచెం కూడా భయపడకుండా ధైర్యంగా తన భర్తతో అత్తవారింటికి బయలుదేరింది. వాళ్ళు ప్రయాణం చేస్తున్న దారిమధ్య అడవిలో అరణ్యా కమలుడు సైన్యంతో ఎదుర్కొన్నాడు.

రెండు వైపులా ఘోరమైన యుద్ధం జరిగింది.అనేక మంది యోధులు మరణించారు. చివరికి తమ వ్యక్తి గత కారణాలవల్ల సైనికులను చంపుకోవటం యుక్తం కాదని—సాధు, అరణ్యా కమలుడు ద్వంద్వయుద్ధం లోకి దిగారు.

ద్వంద్వ యుద్ధానికి ముందు తన భర్తతో వీరమతి యుద్ధంలో విజయం లభిస్తే ఇహ లోక నుఖాలు, మరణిస్తే వీరన్వర్గమనీ—వీరనారిగా అతనికి ధైర్యాన్నిచ్చింది. ఆ మాటలు విన్న సాధు అమితమైన ఉత్సాహంతో యుద్ధానికి సిద్ధం అయ్యాడు.

ఆ నమయంలో వారి యుద్ధాన్ని చూసిన వాళ్ళు ఇద్దరినీ భీమ శల్యులతో పోల్చారు. చివరకు యుద్ధంలో ఇద్దరూ అలసిపోయి మూర్ఛ పోయారు. అప్పుడు దురదృష్టవశాత్తూ సాధు మరణించాడు.

దాన్ని చూసిన కర్మదేవి పొంగివస్తున్న తన దుఃఖాన్ని అణచుకుంటూ తను ఇక జీవించి ఉండటంలో అర్థంలేదని ఆ అరణ్యా కమలుడిని న్వయంగా ఎదిరించి చంపి ఆ కత్తితోనే ఎడంచేతిని ఖండించి అత్త మామలకు తన జ్ఞాపకార్థంగా పంపించింది. తన సైనికులలో ఒకరిని పిలిచి తన కుడిచేతిని నరకమని ఆజ్ఞయిచ్చి, దాన్ని తన తలిదండ్రులకు అందచేయమని చెప్పింది. తాను తన భర్తతో న్వర్గానికి వెళ్తూ వుండడంవల్ల తల్లి దండ్రులు, అత్తమామలకు తన చేతులను గుర్తుగా పంపానని చెప్పమని ఆ భటులకు చెప్పింది.

తర్వాత ఆ వీరనారీమణి అందరూ చూస్తుండగానే తన భర్తకు చితి పేర్పించి, ఆ చితిలో తను ధైర్యంగా కూర్చుని చితికి నిప్పంటించమని ఆజ్ఞాపించింది. ఆ విధంగా ప్రేమ కోనం ప్రాణాలనే పణంగా పెట్టింది కర్మదేవి.

కోడలి హస్తానికి అగ్ని నంస్కారాలు చేసిన రణాంగ దేవుడు అక్కడ ఒక నరోవరాన్ని కట్టించాడు. దాన్ని ఇప్పటికీ కర్మనరోవరమనే వ్యవహరిస్తుంటారు.

—సి. హెచ్. ఇంద్రాణి